


02

# ప్రజా హృదయ విజేత నూకల

రాజకీయాల్లో విలువలకు నిలువుటద్దంగా, నిరుపేదల ఆశాజ్యోతిగా వెలిగిన మహోన్నత నాయకుడు స్వర్గీయ నూకల రామచంద్రారెడ్డి అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

WWW.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
27-12-2025

07 కూసుమంచి, మహా



# నేనిక్కడే ఉంటా?

సొసైటీ కుర్చీలో కుర్చున్న ఓ అధికారి నిన్ను వదలా.. బొమ్మాలి.. వదలా..? అంటూ ఆ కుర్చీలోనే కుర్చునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు.. బదిలీ అయి నెలలు గడుస్తున్నప్పటికి ఆ పోస్టు నుంచి రిలీవ్ కావడం లేదు.. మూడు నెలల్లో మూడు స్థలాలను మార్చినప్పటికీ అక్కడికీ బదిలీ కాకుండా ఇక్కడే తిష్ట వేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది .. ఆ అధికారి ఎవరు.. ఎందుకు రిలీవ్ కావడం లేదో **"మహా" పత్రిక** అందించే కథనంలో చూద్దాం..

- వదలా బొమ్మాలి వదలా..అంటున్న అధికారి..
- బదిలీ అయి రోజులు గడుస్తున్నా అక్కడే ఉద్యోగం
- సొసైటీని వీడని అధికారి.. ఏళ్ల తరబడి ఇక్కడే ఉద్యోగం
- రెండు నెలల్లో మూడు ట్రాన్సఫర్లు.. పట్టించుకుని ఉన్నాతాధికారులు

## తక్షణమే చర్యలు తీసుకుంటా

చేగొమ్మ సొసైటీ సీఈవో బదిలీ జరిగింది వాస్తవమే. ఆయన ఎందుకు రిలీవ్ కాలేదనేది నాకు తెలియదని డీసీసీబీ సీఈవో అధిత్య మహా ప్రతినిధికి తెలిపారు.. ఆ విషయాన్ని మరోసారి పరిశీలించి, తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల కూడా రిలీవ్ అయ్యే అవకాశం ఉండదని, ఆ పరిస్థితిని మరోసారి పున: పరిశీలిస్తామని తెలిపారు. అధిత్య, సీఈవో, డీసీసీబీ

## బదిలీ అయినప్పటికి..?

నాలుగు నెలల క్రితం డీసీసీబీ, సహకార పరపతి సంఘాలల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం బదిలీ ప్రక్రియను ప్రారంభించింది. అందులో భాగంగా చేగొమ్మ సొసైటీ సీఈవో మధిర బ్రాంచ్ పరిధిలోని సొసైటీకి బదిలీ అయ్యారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా బదిలీ ప్రక్రియలో కొన్ని పద్దతులు బాలేవని దూర ప్రాంతాలకు బదిలీ చేశారనే ఉద్దేశ్యంతో కొంత మంది సీఈవోలు హైకోర్టును అశ్రయించగా కోర్టు స్టే విధించినట్లు తెలిసింది.



04

## జర్నలిస్టులకు శిక్ష ఎందుకు?

జర్నలిస్టులపై ఎందుకుకీ కక్ష... ప్రజా పాలన పేరుతో మాకెందుకు శిక్ష అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్, కార్యదర్శి మహమ్మద్ షఫీ, రాష్ట్ర కమిటీ సభ్యులు గుర్రం రాజేష్, చంద్ర నరసింహారావు, వట్టి కొండ రవిలు సూటిగా ప్రశ్నించారు.



06

## కొండరెడ్ల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే కొండరెడ్లలో గిరిజన కుటుంబాలలో వెలుగులు నింపేలా ఐటీడీఏ ప్రణాళికలు సిద్ధం చేసి ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవనోపాధి పెంపొందించుకోవాలి.



05

## డెస్క్ జర్నలిస్టుల సమస్య పరిష్కరిస్తాం

డెస్క్ జర్నలిస్టులకూ గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చేలా చూ స్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.

# ప్రజా హృదయ విజేత నూకల

- సంస్కరణల అద్దం రామచంద్రారెడ్డి
- ఆయన పేరు చిరస్థాయిగా నిలిచేలా గౌరవించుకుంటాం
- నూకల విగ్రహావిష్కరణ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం ప్రతినిధి, మహా:** రాజకీయాల్లో విలువలకు నిలువుటద్దంగా, నిరుపేదల ఆశాజ్యోతిగా వెలిగిన మహోన్నత నాయకుడు స్వర్గీయ నూకల రామచంద్రారెడ్డి అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నూకల రామచంద్రారెడ్డి విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. పేదల పక్షపాతి నూకల వారు భూస్వామ్య కుటుంబంలో పుట్టినా, తన జీవితాంతం సామాన్యుల కోసమే తపించారని పొంగులేటి కొనియాడారు. ముఖ్యంగా రెవెన్యూ మంత్రిగా ఆయన చేసిన భూ సంస్కరణలు విప్లవాత్మకమైనవని, నేటి తరానికి ఆయనొక దిక్సూచి అని అన్నారు. గిరిజన, లంబాడీ సోదరులను ఎస్టీ జాబితాలోకి చేర్చడంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. చిరస్థాయిగా ఆయన జ్ఞాపకాలు గత పాలకులు రామచంద్రారెడ్డి గారి విగ్రహ పనులను అసంపూర్తిగా వదిలేస్తే, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాధ్యతగా పూర్తి చేసిందని మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు ఒక ప్రధాన నీటి కాల్వకు లేదా మెడికల్ కాలేజీకి ఆయన పేరు పెట్టే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి త్వరలోనే శుభవార్త చెబుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు బలరామ్ నాయక్, రఘురామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, పలువురు ఎమ్మెల్యేలు, నూకల కుటుంబ సభ్యులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగారం తండాలో ముమ్మరంగా

# పారిశుద్ధ్య పనులు

**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం, లింగారం తండా గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ బానోతు పుష్ప రవి ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు జరుగుతున్నాయి. గ్రామ శివారు గన్యాతండా నుంచి గట్టుసింగారం వెళ్ళే రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను, రోడ్డు సైడ్ పారిశుధ్య పనులను శనివారం ముమ్మరంగా నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామి మేరకు అభివృద్ధి పనులు చేపట్టామని, పారిశుధ్య రహిత తండాగా మా పంచాయతీని తీర్చిదిద్దుతామని సర్పంచ్ బానోతు పుష్ప రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేణు, గ్రామ నాయకులు పెద్దలు లచ్చు, బిచ్చు, వీరన్న,రామారావు, మహేందర్, రాంబాబు, నితిన్, లాలు, కోటీయ్య, శ్రీను, రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.



# యడవల్లి రాంరెడ్డికి జన నివాళ్లు

## పెద్ద కర్మకు హాజరైన వేలాధి మంది జనం

## రాంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు కందాళ, సండ్ర



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం, పాలేరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యడవల్లి రాంరెడ్డికి వేలాధి మంది ప్రజానికం కన్నీటినివాళ్లును అర్పించారు. గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో యడవల్లి రాంరెడ్డి చనిపోగా, శనివారం తన నివాసం వద్ద పెద్ద కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూసుమంచి మండల పరిసర ప్రాంతాల ప్రజలు వేలాధి మంది హాజరైయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు. యడవల్లి రాంరెడ్డి పార్టీ కోసం, గ్రామం కోసం, ప్రజల కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఇక రాంరెడ్డి కుటుంబ సభ్యులు కన్నీటిపర్వంతమైయ్యారు.



## నివాళ్లు అర్పించిన మాజీ ఎమ్మెల్యేలు

కాంగ్రెస్ పార్టీ నేత యడవల్లి రాంరెడ్డి పెద్ద కర్మకు హాజరైన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. చిన్న నాటి స్నేహితుడైన యడవల్లి రాంరెడ్డిని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య యాది చేసుకుని కన్నీటిపర్వంతమైయ్యారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఆయన చేసిన సేవలను మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. అనంతరం రాంరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఓదార్చారు. రాంరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని అకాంక్షించారు. రాంరెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యేలు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఆసీఫ్ పాషా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జర్పుల బాలాజీ, బాలక్రిష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

యడవల్లి రాంరెడ్డి పెద్ద కర్మకు కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ బీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎండీ.హాఫీజుద్దీన్, సీడీసీ చైర్మన్ యర్రబోలు సూర్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాల్ రావు, వెంకట్ రెడ్డి, యడవల్లి ముత్తయ్య, మట్టె గురవయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైయ్యారు. రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఓదార్చారు. అండగా ఉంటామని హామినిచ్చారు.



Follow: @ANNTELUGU
28-12-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ప్రజాపాలన పేరుతో జర్నలిస్టులకు శిక్ష ఎందుకు?

- రెండు కార్డుల విధానం దేనికి? జర్నలిస్టుల నడుమ చీలిక చిచ్చు అవసరమా?
- జర్నలిస్టుల కుటుంబాలే మీకు భారమయ్యాయా?
- మా కార్డుల కోతతో మీకు మిగిలే కోట్లు ఎన్ని?
- పొమ్మనలేక జర్నలిజానికి పొగ పెడతారా?
- అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి
- ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు జారీ చేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సమస్యలపై వినతిపత్రం..






**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** జర్నలిస్టులపై ఎందుకుకీ కక్ష...ప్రజా పాలన పేరుతో మాకెందుకు శిక్ష అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్, కార్యదర్శి మహమ్మద్ షఫీ, రాష్ట్ర కమిటీ సభ్యులు గుర్రం రాజేష్, చంద్ర నరసింహారావు, వట్టి కొండ రవిలు సూటిగా ప్రశ్నించారు. జర్నలిస్టులను విభజించే విధంగా ఉన్న 252 జీవోను సవరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టియుడబ్ల్యూ జేటీజేఎఫ్ హెచ్143) ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన బయటయింపు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జర్నలిస్టుల అక్రిడేషన్ల జీవో కొంత అసంతృప్తికరంగా ఉందన్నారు. ఆ జీవోను సవరించి విడుదల చేయాలన్నారు. అక్రిడేషన్ల కార్డుల జారీలో కోత ఎందుకని ప్రశ్నించారు. జర్నలిస్టులను విభజించి పాలిస్తారా అంటూ అసహన వ్యక్తం చేశారు. రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలన్నారు. ప్రజా పాలనలో పాత్రికేయులను పగబడతారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల నడుమ చీలిక చిచ్చు ఎందుకు పెడతారు అంటూ మండిపడ్డారు. జర్నలిస్టుల కుటుంబాలే మీకు భారమయ్యాయా అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. మా కార్డుల కోతతో మీకు మిగిలే కోట్లన్ని చెప్పాలని ప్రశ్నించారు. పొమ్మనలేక జర్నలిజానికి పొగ పెడతారా అంటూ తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన జర్నలిస్టుల గుర్తింపును రద్దు చేస్తారా..? అంటూ ప్రశ్నించారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు సాధించేవరకు ఆందోళన కొనసాగిస్తామని, 252 జీవోను సవరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ కు వినతిపత్రం అందజేశారు.




## అల్లం నారాయణ ఆధ్వర్యంలోని జర్నలిస్టులకు న్యాయం...

గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్, టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్ హెచ్143) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వారి కుటుంబాలకు సంపూర్ణ న్యాయం జరిగిందని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. అల్లం నారాయణ ప్రెస్ అకాడమీకి చైర్మన్గా ఉన్న సమయంలో జర్నలిస్టులకు వారి కుటుంబాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కరోనా కాలంలో వ్యాధి భారిన పడ్డ ప్రతి జర్నలిస్టుకు ఆర్థిక సహాయం అందించిన ఘనత అల్లం నారాయణకే దక్కుతుం దన్నారు. అంతేకాకుండా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు వారి పిల్లల చదువులకు ఆర్థిక




సహాయం చేసినట్లుగా చెప్పారు. మీడియా వృత్తిలో ఉన్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో అక్రిడేషన్ కార్డులు జారీ కావడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు అతిపెద్ద మొత్తంలో అక్రిడేషన్లు జారీ చేయించిన ఘనత అల్లం నారాయణదే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# మూతబడ్డ మరుగుదొడ్ల

* ఫర్నిచర్ కు దుమ్ము చుట్టూ అపరిశుభ్రం
* పయోగంలోకి తేవాలని ప్రజల విజ్ఞప్తి







**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ పాల్వంచ వారి సహకారంతో కొత్తగూడెం బస్టాండ్ సమీపంలో గతంలో ప్రజల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేసిన సామూహిక మరుగుదొడ్ల సముదాయం మూతపడింది. ఆర్టీసీ యాజమాన్యం విజ్ఞప్తి మేరకు సామాజిక సేవలందిస్తున్న పాల్వంచ నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో మరుగుదొడ్ల సముదాయం ఏర్పాటు చేయగా కొన్ని సంవత్సరాలపాటు ఉపయోగంలోకి ఉన్నప్పటికీ ఇటీవల మరుగుదొడ్లు సముదాయం మూతపడే రోజులు గడుస్తున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మరుగుదొడ్లు మూతపడి ఉండడం వల్ల ఉన్న ఫర్నిచర్కు దుమ్ము దూళి పట్టి పనికిరాకుండా పోయే పరిస్థితి కనబడుతుంది. అంతేకాకుండా పరిసర ప్రాంతాల సైతం అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. నవ లిమిటెడ్ వారి సహకారంతో కొంత నిధులు ఖర్చుపెట్టి మరుగుదొడ్లు నిర్మిస్తే మూత వేయడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మూతపడిన మరుగుదొడ్ల సముదాయాన్ని వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# డెస్క్ జర్నలిస్టుల సమస్య పరిష్కరిస్తాం

**ఖమ్మం ప్రతినిధి, మహా:** డెస్క్ జర్నలిస్టులకూ గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చేలా చూస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. డెస్క్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీ సభ్యులు, టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు సంయుక్తంగా శనివారం మహబూబాబాద్ లో మంత్రికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ సమస్యలను డీజేఎఫ్ టీ నేతలతో కలిసి టీడబ్ల్యూజేఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు సాగర్ దువ్వా, స్టేట్ కౌన్సిల్ సభ్యులు నాగేందర్ రెడ్డి వివరించారు. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో



డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) అడహక్ కమిటీ కన్వీనర్ కాంకూరి వెంకటేశ్వరరావు, కో కన్వీనర్లు కేతిరెడ్డి అచ్చిరెడ్డి, వంశీ, శాబాద్ కరుణాకర్ రెడ్డి, నాయకులు వెంకటప్పయ్య, వీరభద్రాచారి, బాలకృష్ణ, అశోక్, కరుణాకర్, టీడబ్ల్యూజేఫ్ జిల్లా కమిటీ సభ్యులు యాస లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

## సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

* స్టేషన్ రికార్డులపై సమీక్ష నిర్వహించిన ఏ.సి.పి వసుంధర (ఐ.పీ.ఎస్)
* విచారణలో ఉన్న కేసులను సత్వరం పరిష్కరించండి
* సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్ఓ కి సూచన



**సత్తుపల్లి, మహా:** పట్టణ పరిధిలోని పోలీస్ స్టేషన్ ను కల్లూరు ఏ.సి.పి వసుంధర (ఐ.పీ.ఎస్) ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లోని పలు కీలక నమోదు పుస్తకాలను పరిశీలించారు. సరైన ధ్రువపత్రాలు లేకుండా పోలీస్ స్వాధీన పరుచుకున్న వాహనాలను ఏ.సి.పి ధ్రువీకరించారు. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ అండ్ సిస్టమ్ 2.o, ఈ - సమన్లు, టీ.ఎస్ - కాప్ ను సమర్థవంతంగా ఉపయోగించేలా చూడాలని ఏ.సి.పి ఆదేశించారు. సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో విచారణలో ఉన్న ఎఫ్.ఐ.ఆర్ లను పరిశీలించిన ఎ.సి.పి వసుంధర చురుకైన పోలీసింగ్ పై దృష్టి పెట్టాలని, ప్రస్తుతం నేర ప్రవృత్తి కలిగిన నిందితులపై, పూర్వం నేర చరిత్ర కలిగిన నిందితులపై నిఘా పెట్టాలని సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.కిరణ్ ను ఆదేశించారు. సమర్థవంతమైన క్షేత్ర పర్యవేక్షణకు పోలీస్ కానిస్టేబుల్ లను గ్రామ పోలీస్ ఆఫీసర్లుగా నియమించాలని సీ.ఐ ను ఏ.సి.పి వసుంధర ఆదేశించారు.స్థానిక నిఘా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీసీ కెమెరాల ఏర్పాటుపై వ్యాపార, వర్తక, గ్రామపంచాయతీలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సహాయంతో దొంగలించబడిన మొబైల్ ఫోన్లను త్వరిత గతిన రికవరీ చేయాలని సూచించారు.



మహా పత్రిక
ANN తెలుగు

# కొండరెడ్ల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ



## పూసుకుంట గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే కొండరెడ్లలో గిరిజన కుటుంబాలలో వెలుగులు నింపేలా ఐటీడీఏ ప్రణాళికలు సిద్ధం చేసి ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవనోపాధి పెంపొందించుకోవడానికి జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో అన్ని శాఖల అధికారులతో నెలవారి మాస్టర్ ప్లాన్ తయారుచేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టి పూసుకుంట గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలో తుమ్మల పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండరెడ్ల గిరిజనుల కుటుంబాలతో పాటు ఎన్నో ఏళ్లుగా జీవిస్తున్న గుత్తి కోయ కుటుంబాలకు కూడా అన్ని సౌకర్యాలు కల్పించాలని ముఖ్యంగా విద్య వైద్యం వ్యవసాయం అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని చేతివృత్తులు అంతరించకుండా ఐటీడీఏ ఆధ్వర్యంలో చేయూత అందించాలని కొండరెడ్ల గిరిజన కుటుంబాల అభివృద్ధికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ ద్వారా ఎన్ని కోట్లయినా ఖర్చు పెట్టడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. ముఖ్యంగా ఈ గ్రామంలో సబ్ సెంటర్ నిర్మాణం అంగనవాడి భవనము పాఠశాల భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. పిల్లలు ప్రతిరోజు పాఠశాలకు వచ్చేలా సంబంధిత ఉపాధ్యాయులు చూడాలని ఐదవ తరగతి కంటే పై చదువులు చదివే పిల్లలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న గురుకుల పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వ్యవసాయం చేసుకుంటున్న రైతుల భూముల వివరాలు చిన్న పిల్లలకు హెల్త్ కార్డులు జీవిత బీమా సౌకర్యం అలాగే మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు. ప్రతి రైతు పంట పొలాలలో ఉన్న జామాయిల్ చెట్లను తీయించివేసి పామాయిల్ చెట్ల మొక్కలను వేయించి అంతర్ పంటలుగా కూరగాయలు కానీ ఇతర పంటలు వేసుకొని జీవనోపాధి పెంపొందించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. కొండరెడ్ల కుటుంబాలు కోరిన విధంగా ఏప్రిల్ వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని అలాగే సబ్ సెంటర్ నిర్మాణం గ్రామపంచాయతీ భవనం పామాయిల్ మొక్కల పెంచుకునే కుటుంబాలకు బోరు సోలార్ తో కరెంటు సౌకర్యం కల్పిస్తామని, ఇందిరమ్మ ఇండ్లు రాని కుటుంబాలకు త్వరలో అందరికీ ఇండ్లు వచ్చేలా చూస్తామని అన్నారు. కొండరెడ్ల గ్రామాలకు క్యాజ్ వేలు చెప్తాల నిర్మాణం రోడ్డు సౌకర్యం కొరకు దాదాపు 30 కోట్ల రూపాయలు కేటాయించామని ఏప్రిల్ మాసానికి పనులు ప్రారంభించాలని అన్నారు. అలాగే కొండ రెడ్ల గిరిజన కుటుంబాలలోని ప్రతి సభ్యుడు సంవత్సరానికి రూ.1000 చెల్లిస్తే ఐదు రకాల ప్రమాదాల వలన 15 లక్షల రూపాయలు బీమా వస్తుందని సంబంధిత అధికారులు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించాలని అన్నారు. నాగరిక సమాజంలో ఎలాంటి సౌకర్యాలు ఉంటాయో అదే



రీతిలో ఆదివాసి గిరిజన గ్రామాలలో ఉండేలా సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రాధాన్యమని ఆయన అన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే కొండరెడ్ల అభివృద్ధి..

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల కాలంలోనే కొండరెడ్ల కుటుంబాల అభివృద్ధికి అన్ని కొండరెడ్ల గ్రామాలలో అన్ని సౌకర్యాలు కల్పించామనిఅశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. ముఖ్యంగా గ్రామాలకు రోడ్లు కరెంటు నీరు వ్యవసాయానికి సంబంధించిన అన్ని వనరులు సమకూర్చామని, 237 కొండ రెడ్ల గిరిజన కుటుంబాలకు వందశాతం ఇల్లు అందించామని అశ్వరావుపేట నియోజకవర్గానికి 11 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామని ముఖ్యంగా పూసుకుంట గ్రామంలో 21 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ చేసి అందించామని తెలిపారు.

### సమస్యలుంటే నా దృష్టికి తీసుకురండి...

ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న కొండరెడ్ల కుటుంబాలు ఏ సమస్య వచ్చిన వెంటనే నా దృష్టికి తీసుకొని రావాలని ఏ సమస్య ఉన్న ముందుగా గ్రామ సర్పంచికి తెలియజేయాలని అలాగే వివిధ శాఖల అధికారులు ముఖ్యంగా తాసిల్దార్, ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ కొండరెడ్ల కుటుంబాల ఇంటింటికి తిరిగి వారికి కావాల్సిన మౌలిక వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకోవాలని అన్నారు. కొండరెడ్ల రైతుల భూముల వివరాలు ఆన్లైన్లో పొందుపరిచి ప్రతి గ్రామపంచాయతీలో ప్రదర్శించాలని వ్యవసాయ అధికారులు రైతులు వారి పంట పొలాలలో వేసే పంటలను పరిశీలించాలని అన్నారు. కొండరెడ్ల కుటుంబాలు వ్యవసాయం మీదే కాక హార్టికల్చర్, సెరికల్చర్ హారములపై దృష్టి సారించాలని రైతులు సొసైటీ ఏర్పాటు చేసుకుంటే 90 శాతం సబ్సిడీతో పట్టు పురుగుల పెంపకం, కోళ్ల ఫారాలు, మేకల పెంపకం వంటి చిన్న పరిశ్రమలు పెట్టుకొని జీవనోపాధి పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, హౌసింగ్ పి డి.రవీంద్రనాథ్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, టీజీ ఆయిల్ ప్యాడ్ రాధాకృష్ణ, ఆర్ అండ్ బి డీఈ నాగేశ్వరరావు, ఎంపీఓ రామారావు, ఇన్చార్జి తాసిల్దార్ వాణి, హౌసింగ్ ఏఈ రాము, జిల్లా ఉద్యానవన అధికారి కిషోర్, పూసుకుంట సర్పంచ్ ఊట్ల రాజిరెడ్డి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మౌలిక వసతుల కల్పనకు కృషి...

గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడానికి తన వంతుగా కృషి చేస్తానని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ అన్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో జీవించే కొండ రెడ్ల కుటుంబాల రాబోయే తరానికి విద్య వైద్యం మౌలిక వసతుల కల్పనకు ఐటిడిఏ ద్వారా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని ముఖ్యంగా పూసుకుంట గ్రామానికి మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఈ గ్రామస్తులు కోరిన విధంగా గతంలో టెంట్ హౌస్, వ్యవసాయానికి సంబంధించిన రైతులకు ఐదుగురికి కరెంటు మోటార్లు, అందించామని ఇంకా 12 మంది రైతులకు అందించడా నికి ప్రణాళికలు రూపొం దించామని, అలాగే పవర్ టిల్లర్స్ సోలార్ లైట్లు రెండు డ్రిప్ట్ ఇరిగేషన్ కి సంబంధించిన మిషన్లు అందిం చామని యువకులకు నైపుణ్యాలు పెంపొందించు కొనుటకు వివిధ రంగాలలో ప్రత్యేక శిక్షణలు అందించి వారి జీవనోపాధికి కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం 18 మంది కొండ రెడ్ల గిరిజన రైతులకు 75 ఎకరాలలో పామాయిల్ మొక్కలు పెంచుకోవడానికి ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్లో పామాయిల్ మొక్కలు నాటి, ఊట్ల రాజారెడ్డి పొలంలోని డ్రిప్ ఇరిగేషన్ మోటారు ప్రారంభించారు.

# నేనిక్కడే ఉంటా?

- వదలా బొమ్మాలి వదలా.. అంటున్న అధికారి..
- బదిలీ అయి రోజులు గడుస్తున్నా అక్కడే ఉద్యోగం
- సొసైటీని వీడని అధికారి.. ఏళ్ల తరబడి ఇక్కడే ఉద్యోగం
- రెండు నెలల్లో మూడు ట్రాన్సఫర్లు
- పట్టించుకుని ఉన్నాతాధికారులు

**సొసైటీ కుర్చిలో కుర్చున్న ఓ అధికారి నిన్ను వదలా.. బొమ్మాలి.. వదలా..? అంటూ ఆ కుర్చి లోనే కుర్చునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు.. బదిలీ అయి నెలలు గడుస్తున్నప్పటికి ఆ పోస్టు నుంచి రిలీవ్ కావడం లేదు.. మూడు నెలల్లో మూడు స్థలాలను మార్చినప్పటికీ అక్కడికీ బదిలీ కాకుండా ఇక్కడే తిష్ట వేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది .. ఆ అధికారి ఎవరు.. ఎందుకు రిలీవ్ కావడం లేదో "మహా" పత్రిక అందించే కథనంలో చూద్దాం..**

**కూసుమంచి, మహా:** ప్రభుత్వం కానీ, ఉన్నతాధికారులు కానీ ఒక అధికారి ని బదిలీ చేస్తే.. రెండు, మూడు రోజుల వ్యవధిలోనే ఆ అధికారి రిలీవ్ అయ్యి, తక్షణమే బదిలీ అయిన కొత్త స్థానంలో బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటుంది.. ఎదైన చిన్న చిన్న సమస్య ఉంటే పది నుంచి పదిహేను రోజుల్లో ఆ సమస్యను పరిష్కరించుకుని రిలీవ్ అవ్వాల్సి ఉంటుంది.. వెంటనే కొత్త స్థానంలో బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఓ సొసైటీ అధికారి మాత్రం ప్రభుత్వ అర్డర్స్ ను పట్టించుకోవడం లేదు.. ఉన్నతాధికారులు ఆ అధికారిని బదిలీ చేసినప్పటికి ఆయన ఉన్న స్థానాన్ని వదలకుండా అక్కడే ఉద్యోగం చేస్తున్నాడు.. నెలల గడుస్తున్న ఆ స్థానాన్ని వదలకుండా రిలీవ్ చేయకుండా ఇక్కడే ఉద్యోగం చేస్తూ ఉండటం చర్చాంశనీయంగా మారింది. పూర్తి వివరాలకు వెళ్తే ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని కల్లూరిగూడెం సొసైటీలో స్టాఫ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఓ ఉద్యోగి 2014 సంవత్సరంలో కూసుమంచి మండలం చేగొమ్మ సొసైటీకి బదిలీ చేశారు. అక్కడ సీఈవో గా పనిచేస్తున్న అధికారి పదవి విరమణ చేయడంతో 151 జీవో ప్రకారం పదోన్నతి పొందిన స్టాఫ్ అసిస్టెంట్ చేగొమ్మ సొసైటీకి సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ సొసైటీకీ సీఈవోగా పనిచేస్తున్నాడు. సుమారు 11 ఏళ్ల నుంచి సీఈవోగా పనిచేస్తుండటం గమనర్హం.

## బదిలీ అయినప్పటికి..?

నాలుగు నెలల క్రితం డీసీసీబీ, సహకార పరపతి సంఘాలల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం బదిలీ ప్రక్రియను ప్రారంభించింది.అందులో భాగంగా చేగొమ్మ సొసైటీ సీఈవో మధిర బ్రాంచ్ పరిధిలోని సొసైటీకి బదిలీ అయ్యారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా బదిలీ ప్రక్రియలో కొన్ని పదతులు బాలేవని దూర ప్రాంతాలకు బదిలీ చేశారనే ఉద్దేశ్యంతో కొంత మంది సీఈవోలు హైకోర్టును అశ్రయించగా కోర్టు స్టే విధించినట్లు తెలిసింది. ఆ తరువాత ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో భాగంగా స్టే వేసిన వారు వెయికెట్ చేసుకున్నట్లుగా తెలిసింది. ఆ తరువాత తిరిగి బదిలీ ప్రక్రీయను ప్రభుత్వం చేపట్టగా చేగొమ్మ సొసైటీ సీఈవో నేలకొండపల్లి మండలం మోటాపురం సొసైటీని వెంచుకున్నట్లు తెలిసింది. అక్కడ పరిస్థితులు సహకరించకపోవడమో, నిరాకరించడమో తెలియదుకానీ అక్కడ నుంచి రాజేశ్వరపురం సొసైటీని వెంచుకున్నప్పటికి ఫలితం లేకపోయింది. ఇంతలో కల్లూరిగూడెం సొసైటీ సీఈవో పోస్టు ఖాళీగా ఉండటంతో ఉన్నతాధికారులు నవంబర్ 25, 2025న కల్లూరిగూడెం సొసైటీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయినప్పటికి ఈ అధికారి ఇప్పటి వరకు చేగొమ్మ సొసైటీ నుంచి రిలీవ్ కాలేదు. సొసైటీలోనే పనిచేస్తున్నారు. బదిలీ అయిన అధికారి నెలలు గడుస్తున్నప్పటికి ఇక్కడే ఉండి విధులు నిర్వర్తించడంపై సర్వత్ర విమ్మర్శలు వస్తున్నాయి.. సంబంధిత అధికారులు ఆ అధికారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనేది ప్రశ్నార్థికంగా మారింది. అయితే సీఈవోపై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే అర్హత కల్గిన రైతులకు సభత్వాలు, రుణాలు ఇవ్వడం లేదని, నచ్చిన వారికి రుణాలు, సభ్యత్వాలు ఇస్తారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికి ప్రతిపక్ష పార్టీ నాయకులు చెప్పినట్లుగానే వింటాడని, వాళ్లు చెప్పిన రైతులకు ఎక్కువ రుణాలు చేస్తాడనే ఆరోపణలు ఉన్నాయి. అంతే కాకుండా గోదాం నిర్మాణంలో, సభ్యుల తొలగింపు విషయంలో, అవిశ్వాసం విషయంలో అనేక ఆరోపణలు ఎదుర్కున్న ఈ అధికారి విషయంలో స్వయాన రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీరియస్ ఉన్నట్లు, ఆయన్ను మందలించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇలాంటి అధికారి బదిలీ అయినప్పటికి రిలీవ్ కాకపోవడంపై విమ్మర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా..? అతన్ని బదిలీ చేస్తారా..? వేచి చూడాల్సిందే..?

### తక్షణమే చర్యలు తీసుకుంటాం : అధిత్య, సీఈవో, డీసీసీబీ

**చేగొమ్మ సొసైటీ సీఈవో బదిలీ జరిగింది వాస్తవమే. ఆయన ఎందుకు రిలీవ్ కాలేదనేది నాకు తెలియదని డీసీసీబీ సీఈవో అధిత్య మహా ప్రతినిధికి తెలిపారు.. ఆ విషయాన్ని మరోసారి పరిశీలించి, తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల కూడా రిలీవ్ అయ్యే అవకాశం ఉండదని, ఆ పరిస్థితిని మరోసారి పున: పరిశీలిస్తామని తెలిపారు.**



# విద్యా బోధన వ్యాపారంగా మారకూడదు



**తల్లాడ, మహా:** విద్యను వ్యాపారం గా మార్చకుండా నేటి బాలుర్ రేపటి భారత పౌరలు అనే ఆశయంతో విద్యాభోధన్ నిర్వహిచాల్సిన అవసరం ఎంతో ఉందని తల్లాడ మజర్ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు (చిన్నబ్బాయి) అన్నారు. శనివారం స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అధితి గా పాల్గొని ఆయను మాట్లాడుతూ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు 50% ఫీ తిరిగి ఇవ్వటం చాలా మంచి కార్యక్రమం అని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వమే విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్ ఇవ్వ లేకపోతున్న ఈ తరుణంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు 50 శాతం ఫీ రియంబర్స్మెంట్ ఇవ్వటం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ కె జి నుండి 10వ తరగతి వరకు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సర్పంచ్ ఉప సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మారెడ్డి, తల్లాడ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీర మోహన్ రెడి, టౌన్ అధ్యక్షులు జివిఆర్ పాఠశాల కరస్పాండెంట్ డీకే ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా,ఉపాధ్యాయులు మోహన్,యాకూబ్,మనిషా, అరుణ, రోహిణి, కృష్ణవేణి, సిరి, సమత, రాము, రవి, రమేష్ తదితరులు ఉన్నారు

# పూసుకుంటను అభివృద్ధి చేస్తాం

**దమ్మపేట,మహా:** పూర్తి ఏజెన్సీ గిరిజన గ్రామంగా పేరుగాంచిన కొండరెడ్ల గిరిజన గ్రామమైన పూసుకుంటనుఅన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం గా , విద్యా, వైద్య, వ్యవసాయ,సంక్షేమ రంగాల్లో ఒక ఉన్నత స్థాయికి తీసుకువెళ్లడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,ఎమ్మెల్యే జారే ఆదినారాయణలు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని పూసుకుంట గ్రామంలో వారు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ తోటలను సందర్శించి, ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. అలాగే లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లు పట్టాలు,రైతులకు పవర్ స్ప్రేయర్లు, పిండి మిల్లులు పంపిణీ చేశారు. శ్రీరామనవమి నాటికల్లా పూసుకుంట రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు .అనంతరం పూసుకుంట గ్రామ సమస్యలపై వివిధ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**సమస్యలు నివేదిస్తే నే నిధులు మంజూరు : మంత్రి తుమ్మల**

పూసుకుంట అభివృద్ధిపై అధికారులకు మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు జారీ చేశారు.పూసుకుంట సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి అని సూచించారు. గ్రామ అభివృద్ధికి ఎన్ని కోట్లు నిధులు కావాలో వ్యయ నివేదికను వెంటనే అందజేయాలని కోరారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి, స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా నిధులు తీసుకువచ్చే బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు. గ్రామస్తుల ఆర్థికాభివృద్ధి కోసం గొర్రెలు, మేకల పెంపకం, సెరికల్చర్ వంటి రంగాల్లో శిక్షణ ఇచ్చి చేయూతనిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి రెండు నెలలకోసారి హెల్త్ క్యాంపులు నిర్వహించి, అందరికీ హెల్త్ కార్డులు అందజేస్తామన్నారు. ఇక్కడి ప్రజలు పండించే వస్తువుల కోసం వ్యాపారులే నేరుగా గ్రామానికి వచ్చి కొనుగోలు చేసే స్థాయికి పూసుకుంటను తీసుకువెళ్తామని మంత్రి హామీ ఇచ్చారు.

**ఆనాడు కరెంటు.. ఈనాడు ఇళ్లు: ఎమ్మెల్యే ఆదినారాయణ**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే పూసుకుంటలో అసలైన అభివృద్ధి మొదలైందని ఎమ్మెల్యే ఆదినారాయణ పేర్కొన్నారు. గతంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను అడిగిన వెంటనే గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించారని గుర్తు చేశారు.మోడల్ విలేజ్ నిర్మాణంలో భాగంగా పూసుకుంటలో 100 శాతం సిమెంట్ రోడ్లు, ప్రతి ఇంటికీ ఇంకుడు గుంతలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న 237 కొండారెడ్ల కుటుంబాలకు, అలాగే పూసుకుంటలోని 28 మంది లబ్ధిదారులకు వంద శాతం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. పూసుకుంట గ్రామాన్ని అభివృద్ధి చేయాలనేది ఒక కల అని ,ఎమ్మెల్యే కాక ముందు పూసుకుంట అభివృద్ధి చేయాలని అనుకున్నానని, ఇప్పుడు అవకాశం వచ్చింది కాబట్టి పూసుకుంట గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు.

